పాతనగరంలో ఎన్నికలకు సర్వం సిద్ధం

● యువత కోసం పోలింగ్ కేంద్రాలు - 5 ● దివ్యాంగ ఓటర్ల కోసం ప్రత్యేక కేంద్రం - 1

అంబర్‌పేటలో డీఆర్సీ సెంటర్‌లో ఎన్నికల నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు వివరాలు, సూచనలు చేస్తున్న మలక్‌పేట ఆర్వో కె.వీ. ఉపేందర్ రెడ్డి ఇతర ఎన్నికల అధికారులు

ఈవీఎంలను తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బందితో కలిసి వస్తున్న బీఆర్ఎస్, ఎంఐఎం, స్వతంత్ర పార్టీలకు చెందిన నాయకులు

సైదాబాద్, నవంబర్ 29 : ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మలక్‌పేట ఆర్వో కె.వి. ఉపేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎన్నికల ఏర్పాట్లపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. పలు శాఖల అధికారుల సమాచారం మేరకు నియోజక వర్గ పరిధిలోని ఏడు మున్సిపల్ డివిజన్లలో 300 పోలింగ్ కేంద్రాలు 122 లొకేషన్లు, 26 రూట్లు ఉన్నాయని తెలిపారు. సామస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా కేంద్రాల వద్ద భద్రతపై పోలీసు అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాల్సింగా సూచించామన్నారు. మహిళలు, దివ్యాంగులకు ఇబ్బందులు కలుగకుండా వారి ఇంటి వద్ద నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొని వచ్చి ఓటు వేసిన అనంతరం ఇండ్ల వద్ద దించుతామని, ఇందు కోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు

పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు, సీసీ కెమెరాలు, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాడ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. మలక్‌పేట వ్యాప్తంగా ఓటర్లు 3, 17,866 మంది ఉండగా అందులో పురుషులు 1,60, 880 మంది, మహిళలు 1,56,972 మంది, ఇతరులు 14 మంది ఓటర్లు ఉన్నారు. ప్రత్యేక మహిళా పోలింగ్ కేంద్రాలు-5, యువతీ యువకుల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు 5, దివ్యాంగ ఓటర్ల కోసం ప్రత్యేక పోలింగ్-1 కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. మలక్‌పేట నియోజక వర్గం ఎన్నికల అధికారి ఆర్వో కె.వి ఉపేందర్ రెడ్డితోపాటు వీరితోపాటు ఏఆర్‌వోలు (జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్) ఎస్.జయంత్, ఏఆర్‌వో (సైదాబాద్ తహసీల్దార్) జయశ్రీ, మురళీ మోహన్, ఎర్షాద్, 300మంది బీఎల్వోలు, 30 మంది పోలింగ్ బూత్ సూపర్‌వైజర్లు, 94 మంది మైక్రో ఆఫీసర్లు, 29 మంది సెక్టోరియల్ ఆఫీసర్స్, ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ 718 మంది, అదర్స్ పోలింగ్ ఆఫీసర్స్ 718 మంది ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యారు.

యాకుత్‌పుర నియోజక వర్గం పరిధిలో..

యాకుత్‌పుర నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల బరిలో 27 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎన్నికల బరిలో ఉన్న 27 మందిలో 13 మంది వివిధ పార్టీల నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తుండగా 14 మంది స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలబడ్డారు. మొత్తం ఓటర్లు 3,46,428 మంది ఉండగా, పురుషులు, 1,75,849 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 28 మంది ఉన్నారు. 314 పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సున్నితమైన, అతి సున్నితమైన ప్రాంతాలను గుర్తించి పలు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకున్నారు. మలక్‌పేట నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల బరిలో 27 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అందులో 27 మందిలో 13 మంది వివిధ ప్రధాన పార్టీల నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తుండగా 14 మంది స్వతంత్ర అభ్యర్థులు.

ఓటర్ల తీర్పుపై.. అభ్యర్థుల్లో టెన్షన్

అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల రాజకీయ భవిష్యత్‌ను ఈ ఎన్నికలు తెల్చనున్నాయి. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పుపై వారందరూ ఆశలు పెట్టుకొని ఉన్నారు. ఈ ఎన్నికలు తమ రాజకీయ భవిష్యత్‌తోపాటు తమను ప్రజలు ఆదరిస్తారో లేదో తిరస్కరిస్తారో అనే సందేహంతో వారందరూ తీవ్ర టెన్షన్‌తో ఉన్నారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న తమ ఎన్నికల ఆశలు ఏ విధంగా తీర్చనున్నాయోనని తీవ్ర ఆందోళనతో కన్పిస్తున్నారు. చివరి రోజు ఈ రాత్రి గడిచిందంటే చాలంటూ చాలా మంది నాయకులు నిద్రాహారాలకు దూరమైన బిజీ బిజీగా కన్పించారు.

డీఆర్సీ సెంటర్‌లో ఎన్నికల నిర్వహణకు హాజరైన ఉద్యోగులు

డీఆర్సీ సెంటర్‌లో తమతమ డ్యూటీల వివరాల కోసం వేచియున్న ఉద్యోగులు

అంతరించిపోతున్న సురభి కళ ను కాపాడుకోవాలి

రవీంద్రభారతి, నవంబర్ 29 : అంతరించి పోతున్న సురభి కళ, కళాకారులను కాపాడుకోవాల్సిన అవశ్యకత మనందరిపై ఉందని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు. భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ వారి సౌజన్యంతో సురభి నాటకోత్సవాలు-2023 రవీంద్రభారతిలో మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే సురభి నాటకాలను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి మాయాబజార్ నాటకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. అతి ప్రాచీనమైన సురభి నాటకాలను పరిరక్షించుకోవాలని, .సురభి కళాకారులు భవిష్యత్ తరాలకు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేందుకు నాటకాలు ప్రదర్శించాలన్నారు. అనంతరం మాయాబజార్ నాటకాన్ని ప్రదర్శించారు. నారదుడుగా వనారస మానస, శశిరేఖగా శాంతి, అభిమన్యుడుగా శుభకర్, బలరాముడుగా నాగబాబు, రైవతకుడుగా చంద్ర, సుభద్ర హరిణి, దాసి తనూజ, రేవతిగా ప్రసూన, కృష్ణుడుగా హేమమాలిని, హిడింబిగా సుబ్బారావు, ఘటోత్కచుడిగా శివశంకర్, వీరంబొట్లు, రాజాప్రతాప్, శకునిగా నిరంజన్, దుర్యోధనుడిగా లేఖజ్, కర్ణుడుగా ప్రసాద్, లక్ష్మణ కుమారుడుగా ఉపేందర్, దుశ్శాసనుడుగా కోటేశ్వర రావు నటించారు.

మాయాబజారు నాటకంలో నటిస్తున్న సురభి కళాకారులు

కృష్ణుడుగా హేమమాలిని బలరాముడుగా నాగబాబు నటించిన సన్నివేశం

నటి అన్నపూర్ణకు సూర్యకాంతం స్మారక పురస్కారం

నటి అన్నపూర్ణకు సూర్యకాంతం స్మారక పురస్కారం ప్రదానం చేస్తున్న హైకోర్టు న్యాయవాది రామలింగేశ్వరావు, సారిపల్లి కొండల్‌రావు

రవీంద్రభారతి, నవంబర్ 29 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాంస్కృతిక కళాబంధు సారిపల్లి కొండల్‌రావు సారథ్యంలో యువకళావాహిని నిర్వహణలో సినీనటి సూర్యకాంతం శతజయంతి ఉత్సవాలు నిర్వహించారు. రవీంద్రభారతిలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ అన్నపూర్ణమ్మకు సూర్యకాంతం స్మారక పురస్కారం ప్రదానం చేశారు. సారిపల్లి కొండల్‌రావు సభా అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది ఎ.రామలింగేశ్వరరావు విచ్చేశారు.ఆయన మాట్లాడుతూ.. వెండితెరపై ఒక వెలుగు వెలిగిన విలక్షణ నటి సూర్యకాంతం అని, సూర్యకాంతం గయ్యాలి అత్త, తల్లిగా వినూత్నమైన పాత్రలు పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, డా.ఆవుల మంజులత, సినీ దర్శకులు శివనాగేశ్వరరావు, ఎస్.వి. రామారావు, కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ, కామరాజుగడ్డ వాసవదత్త రమణ పాల్గొన్నారు.

కార్తికమాస వన భోజనాలు

ఆర్యవైశ్య సంఘం పురానాపూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజనాల వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్యులు

అబిడ్స్, నవంబర్ 29 : ప్రతియేటా ఆర్యవైశ్య సంఘం పురానాపూల్ కార్వాన్ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ప్రాజెక్టు కన్వీనర్ మాడిశెట్టి సదానందంగుప్తా, ప్రాజెక్టు చైర్మన్ యాద శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం పెంజర్ల శ్రీఅనంతపద్మనాభ స్వామి దేవాలయ ఆవరణలో ఆర్యవైశ్య సంగం పురానాపూల్ కార్వాన్ ద్వారా కార్తిక వనభోజన కార్యక్రమం ఏర్పాటైంది. ప్రాజెక్టు కన్వీనర్ మాడిశెట్టి సదానందం గుప్తా మాట్లాడుతూ.. కార్తికమాసంలో వన భోజనాలతో సంఘం సంఘటితమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పురానాపూల్ కార్వాన్ అధ్యక్షులు గుండా సురేశ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జగిని యాదగిరి గుప్తా, కోశాధికారి చిగుళ్లపల్లి గోవింద్‌గుప్తా, అనంత పద్మనాభస్వామి దేవాలయం చైర్‌పర్సన్ అనితరెడ్డి, షాదర్‌నగర్ సరాపు రమేశ్, అతిథులు జాల్‌వాడి ధనుంజయ, కొండా రమేశ్, సభ్యులు మావూరి దామోదర్ రెడ్డి, కో - చైర్మన్లు ఆకారపు శ్రీనివాస్‌గుప్తా, మంచుకొండ శ్రీనివాస్ గుప్తా, కర్నాటి వెంకట్ రాజుగుప్తా, బచు భాస్కర్‌గుప్తా పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజ

లంగర్‌హౌస్ డివిజన్ బాపూనగర్ మందులబస్తీలో ఉన్న స్తంభాల మైసమ్మ ఆలయంలో బుధవారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ జరిగింది. లంగర్‌హౌస్‌కు చెందిన సుశీల్‌కుమార్ గౌడ్, కృతార్థ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన పూజను గురుస్వాములు కారింగుల గోపీగౌడ్, దండోతికార్ సంతోష్‌కుమార్, శ్రీనివాస్ గౌడ్ చేశారు. పడి పాటతో పడిని వెలిగించి, హారతి అందించారు. పూజలో గురుస్వాములు సాయి, ఉదయ్, గంట స్వాములు జతిన్, సాంబ శివ, శ్లోక్, కత్తి స్వాములు హార్దిక్, తేజ, కన్నె స్వాములు శ్రీనివాస్, రాజశేఖర్ గౌడ్, అక్షుగౌడ్ పాల్గొన్నారు. - మెహిదీపట్నం, నవంబర్ 29